# <u>స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.19-07-2017 బుధవారం ఉదయం గం.11.00 లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, విజయవాడ, తేది: 15-07-2017.

సెక్రటరీ ఇన్‌ఛార్జి, విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/208 - ది.22-06-2017 గురువారము జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/209- రాష్ట్ర ప్రభుత్వం వారు G.O.Rt.No.157 ప్లానింగ్ (V1) డిపార్టుమెంటు, తేది: 21-03-2016 ద్వారా 2016-17 స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (SDF) నందు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గములోని అభివృద్ధి పనులకు రూ.200.00 లక్షలు మంజూరు చేసియున్నారు.

సదరు మొత్తమునకుగాను విజయవాడ నగరపాలక పాలక సంస్థ సెంట్రల్ నియోజకవర్గము ఎమ్.ఎల్.ఏ శ్రీ బొండా ఉమా మహేశ్వరరావు గారు 7 పనులను ప్రతిపాదించగా, కృష్ణా జిల్లా కలెక్టర్ గారు Proc.No.166 / SDF / 16-17 DYSO-2/2017 ది.10-6-2017 ద్వారా పనులకు అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేసినారు.

ఇందుకుగాను విజయవాడ నగరపాలక సంస్థ సెంట్రల్ నియోజకవర్గములోని ఈ క్రింద చూపిన అభివృద్ధి పనులను పరిపాలన ఆమోదము కొరకు మరియు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు పిలుచుటకు స్థాయీ సంఘం వారి ముందుంచడమైనది.

| *వరుస నెం.* | *డివిజన్ నెం.* | *పని పేరు* | *కేటగిరి* | *మొత్తం రూ.లక్షలలో* |
|---|---|---|---|---|
| 1 | 20 | 20వ డివిజన్‌లోని రైవస్ కెనాల్ ఒడ్డున కార్మికపురం నందు కమ్యూనిటీ హాలు నిర్మించుటకు | ఎస్.సి | 40.00 |
| 2 | 20 | 20వ డివిజన్‌లోని సంజీవయ్య కాలనీ నందు కమ్యూనిటీ హాలు నిర్మించుటకు | ఎస్.సి | 25.00 |

(Rc.E11-124842/2017)

3/210- విజయవాడ నగరపాలక సంస్థలోని **18వ డివిజన్ నందు గల ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం కాంప్లెక్సు నందలి మొదటి అంతస్థులో 700 చ.అ.లు గల ఆఫీసు ప్రాంగణమును** తమకు లీజుకు కేటాయించవలసినదిగా ది.09-05-2016 నాటి ధరఖాస్తు ద్వారా మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ వారు కోరియున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము G.O.Ms.No.37 ఫైనాన్స్ (FMU-TR&B) డిపార్ట్‌మెంట్, ది.07-03-2016 న జారీచేసిన ఉత్తర్వుల ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల భవనముల అద్దెలను ఒక చదరపు అడుగునకు రూ.15/-లుగా

నిర్ణయించినారు. ఆ ప్రకారము 732 చ.అ.ల విస్తీర్ణమునకు చ.అ.నకు రూ.15/-లు చొప్పున సదరు ప్రాంగణమునకు నెలసరి అద్దె రూ.10,980/-లు మరియు సదరు అద్దెపై అమలులో ఉన్న రేట్ల ప్రకారము సేవా పన్నుతో కలిపి లీజుదారు చెల్లించు పద్ధతిపై ఒక సంవత్సర కాలమునకు అనగా ది.01-06-2016 నుండి ది.31-05-2017 వరకు లీజు మంజూరు చేయటమైనది. సదరు లీజును స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.127, ది.27-06-2016 ద్వారా ఆమోదించినారు.

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం కాంప్లెక్సు నందలి మొదటి అంతస్థులో 732 చ.అ.ల విస్తీర్ణము గల ఆఫీసు ప్రాంగణమును తమకు కేటాయించబడిన లీజు యొక్క లీజు కాలమును మరియొక రెండు సంవత్సరముల కాలము పొడిగించవలసినదిగా మరియు ప్రథమ లీజు కేటాయించబడినప్పుడు నిర్ణయించబడిన నిబంధనలు, షరతులను తాము అంగీకరించినట్లు తెలియజేయుచూ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (Operation-II), ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ వారు ది.31-05-2017 నాటి లేఖలో కోరియున్నారు.

ఇందుపై, పైన తెలియజేయబడిన లీజు ప్రాంగణమునకు రెండు సంవత్సరముల కాలమునకు అనగా ది.01-06-2017 నుండి ది.31-05-2019 వరకు లీజును పొడిగించుటకు ప్రస్తుత నెలసరి అద్దె రూ.10,980/-లపై 33 1/3% పెంచి అనగా రూ.14,640/-లు నెలసరి అద్దెగా నిర్ణయించి, సదరు అద్దెపై లీజుదారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల వారు నిర్ణయించబడిన రేట్ల ప్రకారము పన్నులు, ఛార్జీలతో కలిపి అద్దెను చెల్లించు పద్ధతిపై లీజు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N5-123384/2016)

4/211- స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.89 ది.19-05-2017 ద్వారా సి.వి.ఆర్. కమర్షియల్ కాంప్లెక్సులో గల హాస్పిటల్ బ్లాకుకు సంబంధించి పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది.

సదరు తీర్మానము ప్రకారము, సి.వి.ఆర్. కమర్షియల్ కాంప్లెక్సులోని హాస్పిటల్ బ్లాకుకు సంబంధించిన పూర్తి వివరములను (Annexure)లో పొందుపరచటమైనది.

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **డివిజన్ నెం.21లో గల సి.వి.ఆర్ కమర్షియల్ కాంప్లెక్సులోని హాస్పిటల్ బ్లాకును** డా.పి.వి.రమణమూర్తి గారికి హాస్పిటల్ నిర్వహించుటకుగాను రూ.15,00,000/-లు గుడ్‌విల్, నెలసరి అద్దె రూ.1,86,950/-లు మరియు 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్‌గా స్వీకరించి 3 సంవత్సరముల కాలమునకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.112, ది.10-06-2004 ద్వారా లీజుకు కేటాయించడమైనది.

తదుపరి, చీఫ్ ఎగ్జిక్యూటివ్, మెస్సర్స్ ఆంధ్రా హాస్పిటల్స్ వారి ది.30-08-2008న గల లేఖ ద్వారా లీజు రెన్యువల్ చేయుటకు అద్దె పెంపుదల 33 1/3% నుండి 10% నకు తగ్గించవలసినదిగా ప్రభుత్వము వారిని కోరిన మీదట ప్రభుత్వము వారు G.O.Rt.No.1800 MA & UD (K1) Department, dt.18-12-2008 ద్వారా ఆంధ్రా హాస్పిటల్ లీజు రెన్యువల్‌ను 33 1/3% నుండి 10% నకు తగ్గించినారు (నకలు జతపరచటమైనది). సదరు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి మూడు సంవత్సరములకు అప్పటి అద్దెపై 10% పెంచి, స్థాయీ సంఘము వారి ఆమోదముతో లీజును రెన్యువల్ చేయుట జరిగినది. సదరు లీజు యొక్క కాలపరిమితి ది.19-11-2016తో 12 సంవత్సరములు పూర్తి అయినది.

చీఫ్ ఎగ్జిక్యూటివ్, మెస్సర్స్ ఆంధ్రా హాస్పిటల్స్ వారి ది.28-12-2015న గల లేఖ ద్వారా సి.వి.ఆర్. కాంప్లెక్సులోని హాస్పిటల్ బ్లాకును ఆంధ్రా హాస్పిటల్ వారికి లీజుకు కేటాయించినట్లు, సదరు హాస్పిటల్ అభివృద్ధి నిమిత్తము ఎక్కువ మొత్తము వ్యయముచేసి, హాస్పిటల్ నందు వివిధ విభాగములు విస్తరించి ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నట్లు, వారి సేవలను గౌరవ ముఖ్యమంత్రి గారు కొనియాడినారనియూ, హాస్పిటల్ వారి సేవలు ఎక్కువ సంవత్సరములు ప్రజలకు అందించుటకు సదరు హాస్పిటల్ బ్లాకు వారి లీజుకాలము 25 సంవత్సరములకు పొడిగించవలసినదిగా కోరినారు. పైన తెలియజేయబడిన వారి లేఖపై సి.వి.ఆర్. కాంప్లెక్సు నందలి హాస్పిటల్ బ్లాకు లీజు కాలము ది.19-11-2016తో 12 సంవత్సరములు పూర్తి అయినదనియూ, సదరు లీజు పొడిగింపు విషయముపై నిర్ణయము గైకొని తగు ఉత్తర్వులు జారీచేయవలసినదిగా ది.09-02-2016 నాటి లేఖ ద్వారా ప్రభుత్వము వారిని కోరటమైనది. ప్రభుత్వము వారు ఆంధ్రా హాస్పిటల్స్ లీజు విషయమును పరిశీలించి, వారి లీజుకాలమును 12 సంవత్సరముల నుండి 25 సంవత్సరముల వరకు పొడిగించి, కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా G.O.Ms.No.163 MA & UD (J2) Department dt.27-04-2017 ద్వారా ఉత్తర్వులు జారీచేసినారు (జతపరచటమైనది).

ఇందుపై, సి.వి.ఆర్. కాంప్లెక్సులోని హాస్పిటల్ బ్లాకును ఆంధ్రా హాస్పిటల్ ప్రైవేట్ లిమిటెడ్ వారి లీజుపై పైన తెలియజేయబడిన ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి, ది.20-11-2016 నుండి ది.19-11-2019 వరకు 3 సంవత్సరముల కాలమునకు లీజు రెన్యువల్ అద్దె ఖరారు చేయుటకు, ప్రస్తుతము చెల్లిస్తున్న నెలసరి అద్దె రూ.3,01,613/-లపై 10% పెంచి రూ.3,31,775/-లు మరియు అమలులో ఉన్న రేట్ల ప్రకారము కేంద్ర ప్రభుత్వము వారు నిర్ణయించు GSTను అద్దెతో కలిపి లీజుదారులు చెల్లించు షరతుపై లీజు అద్దె ఖరారు విషయమును స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N3-160260/2015)

5/212- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అనేక స్థలములలో కొన్ని భవనములు శిధిలావస్థలో వున్నవి. సదరు ఆస్థులపై ఏ విధమైన ఆదాయము రాక, నిరుపయోగముగా ఉండి, స్థలములలో కొంత మేర ఆక్రమణలు జరుగు అవకాశము ఉన్నది. ప్రస్తుతము, నగరపాలక సంస్థ ఆర్థిక వనరులను పెంపొందించుకొను అవసరము ఉన్నందున, సదరు స్థలములలో ఆదాయ వనరులు యిచ్చు నిర్మాణములు చేపట్టవలసిన అవసరము ఉన్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు నగరపాలక సంస్థకు చెందిన స్థలములలో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (PPP) Mode ద్వారా మరియు బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ (BOT) సిస్టమ్ ననుసరించి అభివృద్ధి పరచుకొనుటకు అనుమతించుచూ G.O.Ms.No.160, MA & UD Department, dt.06-04-2006 ద్వారా విధి విధానములను సూచించబడిన ఉత్తర్వులు జారీచేసినారు.

నగరపాలక సంస్థ పరిధిలో ఈ దిగువ తెలిపిన మూడు ప్రదేశములలో భూమి విలువ అధికముగా కలిగి ఉండి, నిర్మాణములు శిధిలావస్థలో ఉండి, నగరపాలక సంస్థకు ఎటువంటి ఆదాయము రాకుండా నిరూపయోగముగా ఉన్న మూడు ఆస్థుల వివరములు ఈ క్రింద తెలియజేయటమైనది.

| Sl. No. | Location | Existing Land Position | Total Extent of site in Sq.Yds. | Total extent Value as per Registration Department Rs. |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | Labbipet, Brundavan Colony, Vijayawada. | Municipal Quarters Building. But, it is in dilapidated condition. | 1880 @ Rs. 44,000 per Sq.yd. | 8,27,20,000 |
| 2 | Hanumanpet, Vijayawada. | Jandhyala Dakshinamurthy School. It is in dilapidated condition and school also shifted to another area. | 2300.19 @ Rs.38,500 per Sq.yd. | 8,85,57,315 |
| 3 | Rajeev Gandhi Park, Krishnalanka, Vijayawada. | 6 Shops are existing but not using and kept vacant. It is not useful for any other purposes. | 645 @ Rs.15,000 per Sq. yd. | 96,75,000 |

పైన తెలిపిన పట్టికలో వరుస నెం.1 మరియు 2 లలో చూపబడిన ప్రదేశములలో Residential / Commercial Apartments నిర్మాణము చేపట్టుటకు మరియు వరుస నెం.3లో తెలియజేయబడిన రాజీవ్ గాంధీ పార్కు నందలి Modern Cafeteria మరియు అక్వేరియము నిర్మించిన యెడల సదరు ఏరియాలలో ఆహ్లాదమును పెంపొందించి నగరపాలక సంస్థకు ఆదాయ వనరులను సమకూర్చుకొనవచ్చును.

కావున, ప్రభుత్వము G.O.Ms.No.160 MA & UD Department, dt.06-04-2006 ప్రకారము పైన తెలిపిన మూడు ప్రదేశములలో PPP Mode and BOT System ద్వారా భవనములు నిర్మించుటకు సదరు ప్రాజెక్టును సూపర్‌వైజింగ్, మోనిటరింగ్, బిడ్ ప్రాసెస్, మేనేజ్‌మెంట్ ఆఫ్ EOI (Expression of Interest), ప్లాన్స్, ఫైనాన్స్, ప్రాజెక్ట్ మెయింటెనెన్స్ కొరకు ఈ క్రింద తెలియజేయబడిన అధికారులతో కమీటిని ఏర్పాటు చేయుటకు అనుమతి కోరటమైనది.

| | |
|---|---|
| 1) Commissioner, VMC. | Chairman |
| 2) The Chief Engineer, VMC. | Member |
| 3) The Chief City Planner, VMC. | Member |
| 4) Examiner of Accounts, VMC. | Member |
| 5) Estate Officer, VMC. | Convener & Member |
| 6) Representative of the Consultancy Organization (to be appointed). | Member |

మరియు PPP Mode పైన తెలిపిన ప్రదేశములలోని నిర్మాణ ప్రాజెక్టును పరిశీలించుటకుగాను, టెక్నికల్ కన్సల్టెంట్‌ను నియమించుకొనవలయును. సదరు కన్సల్టెంట్ ఈ దిగువ తెలిపిన ప్రాజెక్టు వర్క్సు పూర్తిగా పరిశీలించి కన్సల్టెన్సీ సంస్థ ప్రతి కట్టడమునకు విడివిడిగా

అవసరమైయున్న ప్రాధమిక పత్రములు (సర్టిఫికేట్స్) తయారు చేసి కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి అందజేయవలెను. సదరు పత్రములు కమిటీ నందు సమీక్ష చేసిన తదుపరి యింకనూ తయారు చేయవలసిన డాక్యుమెంట్లును, తీసుకొనవలసిన చర్యలను ఆమోదము పొందవలసిన అనుమతులను నిర్ణయించి కన్సల్టెన్సీ సంస్థకు తెలియజేయవలసియున్నది.

పైన తెలిపిన ప్రాజెక్టు నందలి కట్టడములు PPP Mode మరియు BOT System ద్వారా, నగరపాలక సంస్థ ఆదాయ వనరులను పెంపొందించుటకుగాను, సదరు ప్రదేశములలో Residential / Commercial Apartments మరియు పార్కులో Cafeteria మరియు అక్వేరియములను నిర్మించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N5-121423/2017)

6/213- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన విభాగంలో పార్కులు, సెంట్రల్ డివైడర్, గ్రీన్ బెల్టులు మరియు నర్సరీలు, ట్రాఫిక్ ఐలాండ్స్ నందు పచ్చదనం నిర్వహణ కొరకు 91 మంది పర్మినెంట్ వర్కర్స్ మరియు 22 DWCUA / CMEY గ్రూపుల ద్వారా షుమారు 144 మంది వర్కర్లు విధులు నిర్వహించడం జరుగుచున్నది. సదరు వర్కర్స్ వివిధ పార్కుల నందు పాదులు చేయుట, కలుపు మొక్కలు పీకుట, 103 కప్లైంటులను పూర్తి చేయుట, అవసరమైనచోట్ల కొమ్మలు తొలగించుట, కొత్త పార్కులను అభివృద్ధి చేయుట, నర్సరీలలో మొక్కలు పెంచుట, తోట పనులు చేయుట, ఊడ్చుట, ఆకుల చెత్త ఎత్తుట మొదలగు పనులు చేయుదురు.

ఉద్యానవన శాఖ నందు ఉన్న పర్మినెంట్ వర్కర్లు తక్కువగా ఉన్నందున పైన పేర్కొన్న పనులు నిర్వహించుటకుగాను 22 గ్రూపుల ద్వారా సుమారుగా 144 మంది వర్కర్స్ పి.ఓ.(యు.సి.డి) ద్వారా ఎస్.జె.ఎస్.వై., నిబంధనలకు అనుగుణంగా గతంలో కేటాయించబడినారు. వీరు కార్పోరేషన్ వారు పొందుపర్చిన నియమ నిబంధనలకు లోబడి అంగీకార పత్రము సమర్పించి ఆయా పనులు నిర్వహించడం జరుగుచున్నది. సదరు గ్రూపుల కాల పరిమితి ది.30-06-2017 తో ముగిసియున్నది.

సదరు వర్కర్స్ గవర్నమెంట్ వారి G.O.Ms.No.224, dt.13-10-2015 ననుసరించి కనీస వేతనము రూ.11,000/-లు చెల్లించవలసియున్నది. కావున, సదరు 22 గ్రూపుల యందు ప్రస్తుతం విధులు నిర్వహించుచున్న 144 మంది వర్కర్లకు మూడు నెలల కాలమునకు అనగా ది.01-07-2017 నుండి ది.30-09-2017 వరకు షుమారుగా రూ.48 లక్షలు అంచనా వ్యయం అవసరమగును. కనీస వేతనముతోపాటుగా ఇన్సూరెన్సు (ఇ.యస్.ఐ) మరియు పి.ఎఫ్. లందు యజమాని వాటాతోసహా కలిపి చెల్లించవలసియున్నది. సదరు ఖర్చు నిమిత్తం 2017-2018 సం. బడ్జెట్ అంచనాల యందు ఎవెన్యూ మరియు తోటల నిర్వహణ పద్దు నెం.230-51-01, రూ.200 లక్షలు కేటాయించడమైనది.

కావున, సదరు 22 గ్రూపులకు చెందిన 144 మందిని మూడు నెలల కాలముపాటు అనగా ది.01-07-2017 నుండి ది.30-09-2017 వరకు కొనసాగింపు కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది.

(Rc.No.H1-127725/15).

7/214- శ్రీ ఏ.వెంకటేశ్వర రావు, బిల్ కలెక్టర్ వారు తన అర్జీ నందు తనకు ది.30-10-2016 నుండి ది.14-11-2016 వరకు "Hypertension type 2 Diabetes Mellitus Recurrent Stroke Right Ataxic Hemiparesis Right PICA Infarct" ట్రీట్‌మెంటు నిమిత్తము ఆయుష్ హాస్పిటల్, విజయవాడ నందు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపరచుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.1,29,560/-లను రీయింబర్సుమెంటు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, డాక్టరు NTR వైద్య సేవ ట్రస్ట్, హైదరాబాద్ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్.సి. నెం.APMR 04679/Dr.NTRVST/EHS/2017, dt.03-06-2017 నందు శ్రీ ఏ.వెంకటేశ్వర రావు, బిల్ కలెక్టర్, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.1,00,000/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్స్, 1972 రీడ్ విత్ జి.ఓ.యం.యస్. నెం.74, హెచ్.యం. & ఎఫ్.డబ్ల్యు.(కె1) డిపార్టుమెంట్, తేది: 15-03-2005 / జి.ఓ.యం.యస్. నెం.180, హెచ్.యం. & ఎఫ్.డబ్ల్యు.(కె1) డిపార్టుమెంట్, తేది: 11-05-2006 / జి.ఓ.యం.యస్. నెం.105, హెచ్.యం. & ఎఫ్.డబ్ల్యు.(కె1) డిపార్టుమెంట్, తేది: 09-04-2007 / జి.ఓ.యం.యస్. నెం.68, హెచ్.యం. & ఎఫ్.డబ్ల్యు.(కె1) డిపార్టుమెంట్, తేది: 28-03-2011 ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డాక్టర్ ఎన్.టి.ఆర్ వైద్య సేవ ట్రస్ట్, హైదరాబాద్ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.1,00,000/-లను (ఒక లక్ష రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ ఏ. వెంకటేశ్వర రావు, బిల్లు కలెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

[ Rc.C7-157269/2016 ]

8/215- శ్రీ డి.కృష్ణారావు, మజ్దూర్ వారు ది.08-02-2017 న గల అర్జీ నందు తన భార్య అయిన శ్రీమతి డి.నాగమణికు "Grade-III Osteoarthritis Right Knee" ట్రీట్‌మెంటు నిమిత్తము విజయ ఆర్థోపెడిక్ అండ్ ఆక్సిడెంట్ కేర్, విజయవాడ నందు ది.15-08-2016 నుండి ది.28-08-2016 వరకు వైద్యము చేయించినందున, వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.2,09,755/-లను రీయింబర్సుమెంటు చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, ది చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, డాక్టరు NTR వైద్య సేవ ట్రస్ట్ వారు వారియొక్క లేఖ నెం.APMR 04674/NTRVST/EHS/ 2017, dt.03-06-2017 నందు శ్రీమతి డి.నాగమణికు వైద్య ఖర్చుల క్రింద రూ.1,56,000/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్స్, 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, డాక్టర్ యన్.టి.ఆర్ వైద్య సేవ ట్రస్ట్ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.1,56,000/-లను (ఒక లక్షా యాబది ఆరు వేల రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ డి.కృష్ణారావు, మజ్దూర్‌కు చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

[ Rc.C4-104837/2017 ]

9/216- శ్రీ జి.వి.లక్ష్మణ రావు, బిల్ కలెక్టర్ వారు తన అర్జీ నందు తన భార్యకు ది.02-11-2016 నుండి ది.12-11-2016 వరకు "Hypothyroidism symptomatic cholelithiasis lapchole, acute febrile illness and acute mild pancreatitis - viral induced" ట్రీట్‌మెంటు నిమిత్తము సతీష్ గ్యాస్ట్రో అండ్ లివర్ సెంటర్, విజయవాడ నందు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపరచుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.94,823/-లను రీయింబర్సుమెంటు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, డాక్టరు NTR వైద్య సేవ ట్రస్ట్, హైదరాబాద్ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్.సి. నెం.APMR 04697/Dr.NTRVST/EHS/2017, dt.08-06-2017 నందు శ్రీ జి.వి.లక్ష్మణ రావు, బిల్ కలెక్టర్, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.66,702/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్స్ 1972 రీడ్ విత్ జి.ఓ.యం.యస్. నెం.74, హెచ్.యం. & ఎఫ్.డబ్ల్యు.(కె1) డిపార్టుమెంట్, తేది: 15-03-2005 / జి.ఓ.యం.యస్. నెం.180, హెచ్.యం. & ఎఫ్.డబ్ల్యు.(కె1) డిపార్టుమెంట్, తేది: 11-05-2006 / జి.ఓ.యం.యస్. నెం.105, హెచ్.యం. & ఎఫ్.డబ్ల్యు.(కె1) డిపార్టుమెంట్, తేది: 09-04-2007 / జి.ఓ.యం.యస్. నెం.68, హెచ్.యం. & ఎఫ్.డబ్ల్యు.(కె1) డిపార్టుమెంట్, తేది: 28-03-2011 ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్య సేవ ట్రస్ట్, హైదరాబాద్ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.66,702/-లను (అరవై ఆరు వేల ఏడు వందల రెండు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ జి.వి.లక్ష్మణ రావు, బిల్లు కలెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

[Rc.C7-155437/2016]

10/217- శ్రీమతి జె.మాధవి, జూనియర్ టెక్నికల్ ఆఫీసరు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారి భర్త శ్రీ బి.రామచంద్రపాల్ ది.26-10-2016న "ACAT023-Mics with Foldable IOL+TRAB for right eye" ట్రీట్‌మెంటు నిమిత్తము శంకర్ ఐ హాస్పటల్, గుంటూరు జిల్లా నందు ఇన్ పేషంటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపరుచుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.37,274/- లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.105/MR/G7/16-17, dt.22-3-2017 నందు శ్రీమతి జె.మాధవి, జూనియర్ టెక్నికల్ ఆఫీసరు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.14,000/- లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ G.O.Ms.No.74, HM&FW (K1) డిపార్టుమెంటు, తేది: 15-3-2005 ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తము రూ.14,000/- లను (పద్నాలుగు వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీమతి జె.మాధవి, జూనియర్ టెక్నికల్ ఆఫీసరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C5-158748/2016)

11/218- శ్రీ బి.సంజీవరావు, వైర్‌మేన్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారు ది.1-6-2016 నుండి ది.2-6-2016 వరకు "Cataract Left Eye" ట్రీట్‌మెంటు నిమిత్తము వాసన్ ఐ కేర్, విజయవాడ నందు ఇన్ పేషంటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపరుచుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.21,283/- లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరిచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.167/MR/G7/16-17, తేది: 22-3-2017 నందు శ్రీ బి.సంజీవరావు, వైర్‌మేన్, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.10,000/- లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ G.O.Ms.No.74, HM&FW (K1) డిపార్టుమెంటు, తేది: 15-3-2005 ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తము రూ.10,000/- లను (పది వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ బి.సంజీవరావు, వైర్‌మేన్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C5-155615/2016)

12/219- శ్రీ పి.వెంకటేశ్వర రావు, వర్క్ ఇన్స్పెక్టర్ వారు తన అర్జీ నందు తనకు ది.03-09-2016 నుండి ది.12-11-2016 వరకు "CKD-IV sever Azotomia with HTN with Rt.Radial AVF done" ట్రీట్‌మెంటు నిమిత్తము అరుణ్ కిడ్నీ సెంటర్, సూర్యారావు పేట, విజయవాడ నందు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపరుచుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.49,911/- లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరిచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.502/MR/G7/16, తేది: 16-5-2017 నందు శ్రీ పి.వెంకటేశ్వర రావు, వర్క్ ఇన్స్పెక్టర్, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.45,911/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ G.O.Ms.No.74, HM&FW (K1) డిపార్టుమెంటు, తేది: 15-3-2005 ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తము రూ.45,911/- లను (నలుబది ఐదు వేల తొమ్మిది వందల పదకొండు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ పి.వెంకటేశ్వర రావు, వర్క్ ఇన్స్పెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C5-106218/2017)

13/220- శ్రీ టి.నరసబాబు, మీటర్ రీడర్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.11-09-2015 నుండి ది.11-12-2015 వరకు "Carcinoma Tongue" ట్రీట్‌మెంటు నిమిత్తము ఓమేగా హాస్పిటల్స్, హైదరాబాద్ నందు అవుట్ పేషెంటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపరుచుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.13,437/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరిచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.257/MR/G7/16-17, తేది: 31-03-2017 నందు శ్రీ టి.నరసబాబు, మీటర్ రీడర్, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.9,025/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ G.O.Ms.No.74, HM&FW (K1) డిపార్టుమెంటు, తేది: 15-3-2005 ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తము రూ.9,025/- లను (తొమ్మిది వేల ఇర్వై ఐదు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ టి.నరసబాబు, మీటర్ రీడర్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C5-158508/2015)

14/221- శ్రీ పి.సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ వారు ది.29-12-2016 గల అర్జీ నందు తనకు "Atherosclerotic Heart Disease" నిమిత్తం డా.రమేష్ కార్డియాక్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ నందు ది.1-11-2016 నుండి ది.8-11-2016 వరకు వైద్యం చేయించుకున్నందున వైద్యం నిమిత్తం ఖర్చు చేసిన మొత్తం రూ.4,11,300/- లను రీయింబర్సుమెంట్ చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం పంపగా, ది చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డాక్టర్ NTR వైద్య సేవ ట్రస్ట్ వారు వారి యొక్క లేఖ నెం.APMRO3090/ Dr.NTRVST/ EHS/2017, dt.9-5-2017 నందు శ్రీ పి.సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ వైద్య ఖర్చుల క్రింద రూ.2,00,000/- లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ రూల్స్ 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, డాక్టర్ NTR వైద్య సేవ ట్రస్ట్ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తం రూ.2,00,000/- లను (రెండు లక్షల రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంట్ ఖర్చు క్రింద శ్రీ పి.సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ వారికి చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C1-159506/2016; E.No.136609)

15/222- శ్రీ పి.సుబ్బారావు, రిటైర్డ్ లైబ్రేరియన్, PPO No.924 వారు తన అర్జీ నందు తన భార్య శ్రీమతి పి.కరుణమ్మ ది.6-2-2017 నుండి ది.8-2-2017 వరకు "Carcinoma Thyroid with lung & Skesetal Metastases" ట్రీట్‌మెంటు నిమిత్తము బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ మరియు రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, హైదరాబాద్ నందు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపరుచుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.35,250/- లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.415/MR/G7/16, dt.9-5-2017 నందు శ్రీ పి.సుబ్బారావు, రిటైర్డ్ లైబ్రేరియన్, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.35,250/- లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ G.O.Ms.No.74 HM&FW (K1) డిపార్టుమెంటు, తేది: 15-3-2005 ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తం రూ.35,250/- లను (ముప్పై ఐదు వేల రెండు వందల యాభై మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ పి.సుబ్బారావు, రిటైర్డ్ లైబ్రేరియన్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-105801/2017; E.No.144367/2017)

16/223- శ్రీ వి.అబ్దుల్ రహీమ్, రిటైర్డ్ అసిస్టెంట్ ఇంజనీర్, PPO No.3133 వారు తన అర్జీ నందు తను ది.14-9-2016 నుండి ది.14-2-2017 వరకు "CAD S/P CABG (6-11-10) HTN" ట్రీట్‌మెంటు నిమిత్తం డాక్టర్ రమేష్ కార్డియాక్ మరియు మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ నందు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపరుచుచూ సదరు వైద్యం నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.11,265/- లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.410/MR/G7/16, dt.9-5-2017 నందు శ్రీ వి.అబ్దుల్ రహీమ్, రిటైర్డ్ అసిస్టెంట్ ఇంజనీరు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.11,265/- లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ G.O.Ms.No.74, HM&FW (K1) డిపార్టుమెంటు, తేది: 15-3-2005 ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తము రూ.11,265/- లను (పదకొండు వేల రెండు వందల అర్వై ఐదు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ వి.అబ్దుల్ రహీమ్, రిటైర్డ్ అసిస్టెంట్ ఇంజనీరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-105596/2017; E.No.144264/2017)

17/224- శ్రీ పి.అబ్దుల్ రహీమ్, రిటైర్డ్ అసిస్టెంట్ ఇంజనీరు, PPO No.3133 వారు తన అర్జీ నందు తన భార్య శ్రీమతి పి.మీరాబి ది.14-9-2016 నుండి ది.14-2-2017 వరకు "CAD, S/P PCI to CAD (9-10-14) HTN" ట్రీట్‌మెంటు నిమిత్తం డాక్టర్ రమేష్ కార్డియాక్ మరియు మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ నందు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపరుచుచూ సదరు వైద్యం నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.5,531/- లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.409/MR/G7/16, dt.9-5-2017 నందు శ్రీ పి.అబ్దుల్ రహీమ్, రిటైర్డ్ అసిస్టెంట్ ఇంజనీరు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.5,531/- లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్స్ రూల్సు 1972 రీడ్ విత్ G.O.Ms.No.74, HM&FW (K1) డిపార్టుమెంటు, తేది: 15-3-2005 ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తము రూ.5,531/- లను (ఐదు వేల ఐదు వందల ముప్పై ఒక్క రూపాయిలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ పి.అబ్దుల్ రహీమ్, రిటైర్డ్ అసిస్టెంట్ ఇంజనీర్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-105597/2017 ; E.No.144235/2017)

18/225- ది.30-6-2017న వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేయుచున్న శ్రీమతి ఎమ్.రంగమ్మ, రోడ్డు గ్యాంగ్ మజ్దూర్, కోడ్ నెం.4554 గారికి 2015 PRC ప్రకారం జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు వారి లేఖ నెం.SA.No.MC/004719/SP/P2/2017-18, తేది: 25-5-2017 నందు ఈ క్రింద తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.16,050/- లు చొప్పున ది.1-7-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.6,26,774/- లు ఒకే మొత్తముగాను,
3) శ్రీమతి ఎమ్.రంగమ్మ వారి భర్త అయిన శ్రీ ఎమ్.నారాయణ నగరపాలక సంస్థలో రోడ్డు గ్యాంగ్ మజ్దూర్‌గా పని చేయుచూ ది.7-6-1991న మరణించిన కారణముగా కారుణ్యా నియామకము క్రింద, రోడ్డు గ్యాంగ్ మజ్దూర్‌గా ఉద్యోగమును పొందినట్లు సర్వీసు రిజిస్టరు నందు ధృవీకరించబడినందున మరియు 25 సంవత్సరముల లోపు గల సంతానము ఎవ్వరూ తనకు లేరని తన యొక్క పదవీ విరమణ పింఛను ప్రతిపాదనల యందు స్వయముగా ధృవీకరించిన కారణముగా కుటుంబ పింఛను చెల్లించుటకు (మంజూరు చేయుటకు) అర్హత లేదు.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీమతి ఎమ్.రంగమ్మ, రోడ్డు గ్యాంగ్ మజ్దూర్ గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-116252/2017) (E.No.158783/2017)

19/226- ది.31-7-1990న స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన శ్రీ జి.రామచంద్రరావు, జూనియర్ అసిస్టెంటు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు వారి లేఖ - సవరణల ఉత్తర్వుల సంఖ్య.290/స్పెషల్-సెల్/2015-16, తేది: 31-5-2017 నందు పింఛనుదారుకు ప్రభుత్వం వారి G.O.Ms.No.223, తేది: 15-12-2014 ననుసరించి

ఈ క్రింద తెలిపిన విధముగా పింఛను సవరించుచూ మరియు ది.25-05-1998 నుండి పింఛను బకాయిలు చెల్లించుటకు సిఫార్సు చేసినారు.

1) పించను నెలకు రూ.710/-ల నుండి నెలకు రూ.712/- లకు సవరించుచూ (నెలకు పింఛను రూ.2/-లు పెంచుతూ),
2) సదరు సవరింపు ప్రకారం పింఛను బకాయిలు ది.25-5-1998 నుండి,
3) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.712/- లు చొప్పున, ది.1-7-2003 వరకు ఆ తదుపరి, సాధారణ కుటుంబ పింఛను ది.2-7-2003 నుండి నెలకు రూ.470/-లు చొప్పున కుటుంబ పింఛనును చెల్లించవలసిన సందర్భం ఏర్పడినప్పుడు కుటుంబ పింఛనుదారుకు పింఛను నిబంధనలకు లోబడి చెల్లించబడును.

కావున, సవరించిన పింఛనును శ్రీ జి.రామచంద్రరావు, రిటైర్డు జూనియర్ అసిస్టెంట్ గారికి ది.25-5-1998 నుండి అమలుపరచుటకు, అనుమతి కోరుచూ, స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-110197/2017) (E.No.157250/2017)

20/227- G.O.Ms.No.191 MA&UD (D1 Department), dt.31-8-2015 ప్రకారం ది.31-8-2016న 60 సంవత్సరములు వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ మొహమ్మద్ బేగ్, పైపు లైన్ ఫిట్టర్ గారికి G.O.Ms.No.51, dt.8-5-2015 గా గల 2015 PRC ప్రకారం జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004353/SP/P2/2017-18, తేది: 12-6-2017 నందు ఈ దిగువ తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.19,065/- లు చొప్పున ది.1-9-2016 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,24,746/- లు ఒకే మొత్తముగాను,
